# పండితుడు!

★

శ్రీ ఈమని శితారామం

శ్రావణమాసం ప్రతిగృహంలో లక్ష్మి తాండవిస్తూ వుంది. పసుపును కుంకం వంటినిండా పూసుకుని బంగారపు చేతులతో దేశాన్ని ఆశీర్వదించుతూ, శ్రావణీకులందరూ సంచికట్ట బుజాన్న వేసుకొని కాకుల్లా మూగిపోతున్నారు కోనసీమకు. కరపత్రాలు పంచిపెట్టించారు. శ్రోత్రియపు సంఘకార్యదర్శిగారు పూరు-వాడ ఆంధ్రదేశమందలి యావన్మంది పండితోత్తములూ ఆహ్వానింపబడ్డారు, విద్వత్ సభకోసం. కోనసీమకు అలంకారభూతమైనటువంటి అమలాపురాన్ని ఎన్నుకొన్నారు కేంద్రంగా. పెద్ద పెద్ద పాకలూ పందిర్లూ వేయించారు. కొబ్బరితోటలో, నాటకం హాలులా జనంతో నిండిపోతూంది సభాస్థానం యావత్తూ. ఎత్తుగా ఒక ప్లాట్ ఫారము కట్టారు. అందులో రెండువందల కుర్చీలు వేయబడివున్నాయి. అక్కడక్కడ 'పండితులు ఇక్కడ, పండితులు ఇక్కడ' అని Posters నిలపెట్టారు. కుర్చీలన్ని ఓ ఎత్తైన ఆసనం సింహాసనంలా **Arrange** చేశారు అగ్రాసనాధిపతిగారికోసం. పండితోత్తములందరూ వచ్చారు. ఆసనాలపై ఆసీనులయ్యారు. పంచాంగం కొండయశాస్త్రిల్లుగారు అగ్రాసనాధిపతులు. ఈ విద్వత్ బృంద పీఠాలకు ఎదురుగా ఓ వెయ్యి కుర్చీలు బెంచీలు వేశారు Gentry కోసం. ఆవేళ ఆదివారం అవటంచేత ఆఫీసర్లూ, ఘరానా మనుష్యులూ అందరూ వచ్చారు. పాపం! పొడుం వాసన కాబోలు ఆఫీసర్లందరూ జేబురుమాళ్లు ముక్కులకు అడ్డం పెట్టుకొంటున్నారు.

మధ్యాహ్నం రెండుగంట లయింది. సభంతా Pin **drop silence.** అగ్రాసనాధిపతిగారు మధ్యమధ్య తడి అంగవస్త్రంలోకి చిర్రు, చిర్రు చీదుతూ సనాతన వైదిక మతాన్నిగురించి వుపన్యాసం యిస్తున్నారు. అప్పుడే ఎవ్వరో—కొద్ది లావుగా పొడుగా వుంటాడు. బంగాళీ కాపు, కాళ్లకి బర్మాషాపుబుల్సు, కట్టుకొన్న గ్లాస్కో పంచిలోనుంచి డ్రాయరు నవ్వుతోంది. పెద్దాపురం సిల్కు లాల్చీ వేసికొన్నాడు. వలెవాటుగా కండువా, కళ్లకి చలువ జోడూ, నోట్లో కారాకిల్లి, గోల్డు ప్లేక్ సిగరెట్టు వేళ్లసందునా—యీ వేషంతో గబగబా మురముండ భోగంవాళ్ల వీధినుంచి గుర్రపుబండిలో వచ్చి గేటువద్ద దిగి విద్వాంసులకొరకు ప్రత్యేకింపబడ్డ కుర్చీలో వేదాంతశాస్త్రుర్లుగారి ప్రక్కగా కూర్చున్నాడు. పాపం ఎట్లాగో పొడుంవాసన సహించుకొంటూ. సభంతా గుప్పున జాస్మిన్ వాసన ఆవరించేసింది, కాళిదాసేమో!

పండితులందరూ తెలతెలపోయారు మన యీ బెంగాళీ యువకుని చూరవచూసి. అట్టే పాతికేళ్లయినా వుండవు. 'ఎక్కడివాడో' అనేపద్యం జ్ఞాపకం వస్తుంది. ఆఖరుకి సభాధిపతిగారు లేచి 'అయ్యా! మీకు తావులు అలా ఎదురుగావున్నాయి. ఇవి ఒక్క విద్వాంసులకు మాత్రమే' అన్నారు. మన బంగాళీ బాబు మొహం ఎర్రబారింది. నరాలన్నీ వుబికిపోయాయి. వాటిలో పారుతూన్న ఎర్రటి వేడి నెత్తురు చక్కగా కనిపించుతోంది. 'నాకు తెలుసు, ఇవి విద్వాంసులకే' అన్నాడాయన తొణుకు బెణుకు లేకుండా.

'అయితే మీరు విద్వాంసులా? అన్నారు సభాధిపతిగారు.

'కాకపోతేమిరా'? అని గర్జన—

'ఆవేషం—క్రాపు—మీసాలూ—అని ఏదో అనబోతున్నాడు. యువకుడు అందుకొన్నాడు—' ఇది విద్వత్ పరీక్షా లేక వెంట్రుకల పరీక్షా? అయితే మీకు కనబడని వెంట్రుకలు ఇంకా వున్నాయి—విద్వాంసుడ్ని గనుకనే యిక్కడ కూర్చున్నాను.

'అయితే పరీక్షకు నిలుస్తారా?'—

'ఆహా!'—

వాద ప్రతివాదాలు సాగిపోతున్నాయి. సభాధిపతిగారు ప్రశ్నించటం యువకుడు ప్రతి ప్రశ్న ఖండించి

వేస్తూ గర్జించుతూ వున్నాడు. సభలోవున్న పండితుల ముఖాలన్నీ పాలిపోతున్నాయి. సభికులందరూ ఆ రస తరంగాలలో ఓలలాడి పోతున్నారు. సభాధిపతి అలసి పోయాడు. యువకుడు పండితుడని నిర్ధారణ అయింది. చర్చ ఆగింది. యువకుడు లేచాడు. సభాధిపతిగారి Turn అయింది. ఇంక 'నా Turn వచ్చింది. నేను పరీక్ష యిస్తాను. మీరు ఖండించండి అన్నాడు. కల క్టరుగారి బంట్రోతు కుర్చీతెచ్చి యువకుడికి ఎత్తుగా సభాధిపతికి ఎదురుగా వేశాడు! సభాధిపతి ప్రశ్నలను ఖండించలేక పోతున్నాడు. నానుడు వ్యవహారం అయింది. పండితోత్తముల Zone అంతకూ ముచ్చెమ టలు పోశాయి. సభాధిపతి ముఖస్తుతులలోకి దిగాడు. యువకుడు 'ఆగండన్నాడు.' అయ్యా 'సభాధిపతిగారూ! మీరు యీ పండితబృందానికి ప్రసిద్ధులు గనుక మిమ్మలనే అగ్రాసనాధిపతిగా ఎన్నుకున్నారు. మీ సామర్థ్యం తెలిసిపోయింది. ఆ స్థానం దిగుతారా? దిగరా? అన్నారు. ముసలాయన దిగాడు, యువకుడది అధిష్ఠించాడు. Gentry అంతా కరతాళధ్వనులు—యువకుడు హర్ష పులకితగాత్రుడై మేఘగంభీరస్వనంతో Plat Form మీదనుంచుని ఆరంభించాడు వుపన్యాసం.

పైకి వేషం వేసికొన్న మాత్రాన్న ఎవడూ పండి తుడు అవడు. అదియుగాక పండితుడు సభలో పూజ్యుడు గావలయుననినచో అందులకు అనుకూలమైన ఉడుపులు ధరించాలి. బిళ్ళగోచీ, పింజకట్టు, గోప్పాదమంతపిలకా, పొడుంబుర్రా, డొప్రముక్కు-యివిగాదు పండితుడి లక్షణాలు. ఈ వేషంతో యీ రోజులలో సభలోకి వెడితే జనం యావత్తూ ఏవగించుకొంటారుగాని ఏ మాత్రం గౌరవించరు. పండితుడు ఇట్లావుండాలి అని ఎక్కడాలేదు. పరిశుభ్రమైన దుస్తులు ధరించాలి. బాహ్యవేషధారణాన్నిబట్టి మనిషిని నిరశించకూడదు. అందులోను సహనం గొప్పవారి లక్షణం. అటువంటి సహనం, నిష్కాపట్యం మనలో నశించిపోయాయి. ఈ రోజులలో డొక్కచించినా అక్షరం కనిపించని పండి తులందరూ వేదాన్ని సరిగ్గా అర్థంచేసికోలేక లేనివి కల్పించి అనేక సాంఘికాచారముల్ని సృష్టించి జీవనో పాధి గడుపుకొంటున్నారు. జీవనోపాధికోసం గ్రంథ నియమాలకు ఎంతోమంది ప్రజలు బలి అయిపోతున్నా రు. అందుచేతనే వేదమతమునందు అసహన భావం ఎక్కువయింది. ఎక్కడ చూచినా నిరాదరణా, పేడ నీళ్లు, చీవాట్లు. ఇవి ఇప్పుడు వేదాంతికి వస్తోన్న సంభా వన. అందుచేత యీ పెద్దమనుష్యుల ఎదుట మనం కూడినందుకు ఒక కమిటీ నేర్పరించి సంఘాన్ని శాస్త్రో దిష్టముగా సంస్కరించి, దురాచారాలు మాన్పి అన్ని వర్ణాల ధర్మాలు పాటించి ఇది కలియుగం కాదురా? అనిపించాలి. మనం యిన్ని వేదాలు, శాస్త్రాలు చదివి నందుకు ఫలితం యావన్మంది మానవకోటి శెభాష్ అనే ట్టుగా ఒకేమతం ప్రచారం చేయాలి. వర్ణవివక్షత పెట్టు కోకూడదు. అప్పుడే ప్రతివాడికి ముక్తివుంటుంది. ఇంతకు చదువు చదువుకొన్నందుకు ముక్తికోసం పాటుపడాలి గాని యావన్మంది జనాన్ని సాంఘికకర్మల పేరుతో బాధించితే ప్రయోజనంలేదు. సంస్కారం అవశ్యకం. కరతాళధ్వనులు—పండితులందరూకూడ ఆమోదించా రు. ఉద్దండులయినవారు సంస్కరణకు పూనుకొన్నారు. వర్ణవివక్షత వుండదురా భాయీ! అంటున్నారు భారత దేశంలో అన్ని వర్ణాలవారూ!

'సభలో అట్లా మాట్లాడింది ఎవడురా? అన్నాడు మా జోగయ్యశాస్త్రి.

నాకు తెలుసుగా—'వాడు మన గోపాలరావురా' అన్నాను. మావాడు తెల్లపోయాడు ఎట్లా మారిపో యాడురా అని.